క్లుప్తంగా

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న మార్కెటింగ్ డైరెక్టర్ రామదాసు

హుకుంపేట: కిరసాని శ్యామ సుందరం సేవ ఆర్గనైజింగ్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, అరకు మార్కెటింగ్ డైరెక్టర్ కిరసాని రామదాసు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం పాఠశాలలో 50 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పలకలు, పెన్నులు, పెన్సిల్ తదితర సామగ్రి పంపిణీ చేశారు. హెచ్ఎం బాలజీ, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టుల భర్తీకి చర్యలు

కొయ్యూరు: ఖాళీగా ఉన్న ఏడు వలంటీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఎంపీడీవో లాలం సీతయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బూదరాళ్లలో క్లస్టర్లు 6, 23లో రెండు పోస్టులను, ఆర్. కొత్తూరు, కొండగోకిరి, కినపర్తి, కంఠారం, చిట్టింపాడులో ఒక్కో దానిని భర్తీ చేస్తామన్నారు. ఈ నెల 10వ తేదీకి దరఖాస్తులు అందజేయాలన్నారు. 11న దరఖాస్తుల పరిశీలన, 12న ఇంటర్వ్యూలు, 14న ఎంపికైన వారికి ఒక రోజు శిక్షణ ఉంటుందన్నారు. ఈ నెల 15 నాటికి విధుల్లో చేరాలన్నారు.

ఎంపీ విజయసాయిరెడ్డిని కలిసిన ట్రైకార్ చైర్మన్



విజయసాయిరెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న బుల్లిబాబు

సాక్షి,పాడేరు: రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డిని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు మంగళవారం విజయవాడలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గిరిజన సమస్యలపై సీఎంకు నివేదించాలని కోరినట్టు బుల్లిబాబు స్థానిక విలేకరులకు తెలిపారు.

ఎంఈవో-2 తనిఖీ



పి.నెల్లిపూడి ఎంపీపీ స్కూల్‌లో తనిఖీ చేస్తున్న ఎంఈవో-2 మల్లేశ్వరరావు

గంగవరం: మండలంలోని కొత్తాడ, నెల్లిపూడి, పి.నెల్లిపూడి గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంఈవో-2 మల్లేశ్వరరావు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయా పాఠశాలల్లో జగనన్న విద్యా కానుకల కిట్ల కోసం బయోమెట్రిక్ సకాలంలో పూర్తి చేయాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. నాడు–నేడు పనులను పరిశీలించి ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

వలంటీర్ కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం చేస్తున్న శివప్రసాద్, పక్కన ఎస్ఐ, సర్పంచ్

కొయ్యూరు: వలంటీర్ కుటుంబానికి నేను సైతం చారిటబుల్ సంస్థ అండగా నిలిచింది. యు.చీడిపాలెం పంచాయతీ మర్రిపాకల గ్రామ వలంటీర్ కొర్రా సత్తిబాబు, సాయి దంపతులకు చెందిన నాలుగు నెలల పాప అనారోగ్యంతో మరణించింది. సమాచారం తెలుసుకున్న అరకు ఎంపీ మాధవి బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేయాలని సూచించారు. దీంతో చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకుడు కె. శివప్రసాద్ మంగళవారం రూ.10 వేలు పలకజీడిలో అందజేశారు. అదేవిధంగా పలువురికి 15 వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. సర్పంచ్ దడాల రమేష్, మంప ఎస్ఐ లోకేష్‌కుమార్ పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9966329167, 9912440601

మన్యం వీరుడికి ఘన నివాళి

- వాడవాడలా అల్లూరి సీతారామరాజు జయంతి
- అల్లూరి సేవలను స్మరించుకున్న వక్తలు



అడ్డతీగల: అల్లూరి దాడి చేసిన నాటి వాస్తవ పోలీస్ స్టేషన్ వద్ద అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న సీఐ రాంబాబు



గంగవరం తహసీల్దార్ కార్యాలయంలో అల్లూరికి నివాళులర్పిస్తున్న డిప్యూటీ తహసీల్దార్, ఆర్ఐ



రాజవొమ్మంగి: అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న ఎంపీపీ వెంకటలక్ష్మి



నాడు అల్లూరి దాడి జరిపిన రాజవొమ్మంగి పాత పోలీస్ స్టేషన్ వద్ద అల్లూరి జయంతి వేడుకలు



మారేడుమిల్లి: అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



రంపచోడవరం: అల్లూరి సీతారామరాజుకు నివాళులర్పిస్తున్న ఐటీడీఏ అధికారులు



చింతూరులో అల్లూరి విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి



పాడేరు రూరల్: నక్కలపుట్టులో అల్లూరి విగ్రహానికి నివాళి అర్పిస్తున్న వెంకటలక్ష్మి, ఎంపీపీ రత్నకుమారి



కొయ్యూరు: అల్లూరికి నివాళి అర్పిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

రంపచోడవరం: స్థానిక ఐటీడీఏ సమావేశపు హాలులో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి ఏపీవో జనరల్ సీహెచ్ శ్రీనివాసరావు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాన్ని జిల్లా చేసి అల్లూరి సీతారామరాజు జిల్లాగా నామకరణం చేయడం ఎంతో సంతోషించే విషయం అన్నారు. ఐటీడీఏ పరిపాలనాధికారి రమణ, పీహెచ్‌వో చిట్టిబాబు, ప్రాజెక్ట్ అగ్రికల్చర్ అధికారి రాంబాబు, ఎస్‌వో మార్తమ్మ, గిరిజన సంక్షేమ శాఖ సూపరింటెండెంట్లు కిషోర్, రమణ పాల్గొన్నారు.

అడ్డతీగల: అల్లూరి యువజన సంఘం ఆధ్వర్యంలో అడ్డతీగలలో నాడు అల్లూరి దాడి చేసిన వాస్తవ పోలీస్ స్టేషన్ ఎదుట అల్లూరి విగ్రహానికి సీఐ వై.రాంబాబు, ఇతర పోలీసు సిబ్బంది పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అల్లూరి సీతారామరాజు కొన్నాళ్లపాటు నివసించిన పైడిపుట్టలోని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను యువజన సంఘం సభ్యులు నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కె.బాపన్నదొర ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

గంగవరం: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డీటీ వీరభద్రరావు, ఆర్ఐ జిలానీ, రెవెన్యూ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయ పరిపాలనాధికారి సిద్ధేశ్వరరావు, ఏవో విశ్వనాథ్, సిబ్బంది అల్లూరికి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కృష్ణ, స్థానిక ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం ఆర్వీవీ సత్యనారాయణ, ఝాన్సీహేన్సన్ సిబ్బంది అల్లూరి జయంతిని ఘనంగా నిర్వహించారు. టేకులవీధి (కొత్తాడ) గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికోన్నత పాఠశాలలో అల్లూరి జయంతి వేడుకల్లో ఎంఈవో-2 మల్లేశ్వరరావు, హెచ్ఎం బి.నాగేశ్వరరావు, వేములోవ ఆశ్రమ పాఠశాలలో హెచ్ఎం గీతాంజలి, సిబ్బంది అల్లూరికి నివాలర్పించారు.

రాజవొమ్మంగి: మండలం నలుమూలలా విప్లవవీరుడు అల్లూరి జయంతి వేడుకలను ప్రజాప్రతినిధులు, అధికారులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, ఎంపీడీవో యాదగిరీశ్వర్రావు పాల్గొన్నారు. 1942 ఆగస్టు 24న అల్లూరి దండెత్తిన స్థానిక పాత పోలీస్ స్టేషన్ వద్ద అల్లూరి విగ్రహానికి ఎస్సై గోపీనరేంద్రప్రసాద్, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మారేడుమిల్లి: స్థానిక బోదులూరి సెంటర్‌లో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను మండల జేసీఎస్ కన్వీనర్ గొర్లె అనిల్ ప్రసాద్ (బాబీ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అల్లూరి విగ్రహానికి నాయకులు, యువకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వార్డు మెంబర్ ఎల్.సతీష్, లక్కోండ పాల్ బుజ్జి, పి. సూర్యనారాయణ రెడ్డి, బాలప్రసాద్, రాకేష్ పాల్గొన్నారు.

పాడేరు రూరల్: పట్టణంలోని ఐటీడీఏ ఎదుట పార్కులో అల్లూరి కాంస్య విగ్రహానికి వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు సీదరి రాంబాబు, హుకుంపేట సర్పంచ్ సమిడ పూర్ణిమ, కించూరు సర్పంచ్ వంతాల రాంబాబు, వైఎస్సార్‌సీపీ క్రిస్టియన్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బాబూరావు, కాడెలి మాజీ సర్పంచ్ సిరగం దశమూర్తి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. నక్కలపుట్టు జంక్షన్ వద్ద అల్లూరి విగ్రహానికి వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జి.మాడుగుల జెడ్పీటీసీ మత్స్యరాస వెంకటలక్ష్మి, ఎంపీపీ సొనారి రత్నకుమారి, సొలభం సర్పంచ్ ఐసరం హనుమంతరావు, మాజీ ఎంపీపీలు ఎస్వీ రమణమూర్తి, ఎం. వెంకటగంగరాజు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

జి.మాడుగుల: స్థానిక సాడేకు కాలనీలో అల్లూరి విగ్రహానికి, జి.మాడుగులలో అల్లూరి చిత్రపటానికి పలు పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీటీసీలు మత్స్యరాస విజయకుమారి, గబ్బాడి సన్యాసిదొర, సర్పంచ్ కిముడు రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు మత్స్య కొండంనాయుడు, టీడీపీ నాయకులు ఎం వరహాలరాజు, చిట్టిబాబు, నాగబ్బాయి, సీఐటీయూ మండల కార్యదర్శి దీనబంధు, ఆదివాసీ గిరిజన సంఘం కార్యదర్శి కె. కోటేశ్వరరావు, జీవో నంబర్ 3 సాధన కమిటీ జిల్లా సహాయ కార్యదర్శి మత్స్యరాస నారాయణరాజు పాల్గొన్నారు.

డుంబ్రిగుడ: అల్లూరి యువజన సేవ సంఘం ఆధ్వర్యంలో డుంబ్రిగుడలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి పలువురు నివాళులర్పించారు. అల్లూరి యూత్ సూర్య, అబ్బాస్, స్వామి, సింహాచలం, జగదీష్, జగనన్న సేవా ట్రస్ట్ చైర్మన్ కమిడి నిర్మల, నవ సూర్య పాల్గొన్నారు.

కొయ్యూరు: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చేసిన సాయుధ పోరాటం గొప్పదని ఎంపీపీ బడుగు రమేష్ అన్నారు. మన్యం వీరుడు శత జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా మంగళవారం మంప, రాజేంద్రపాలెం స్మారక మందిరాల్లో పూలమాలలు వేసి అల్లూరికి నివాళి అర్పించారు. ఎంపీడీవో లాలం సీతయ్య, ఈవోపీఆర్డీ నాయుడు పాల్గొన్నారు.

చింతూరు: స్థానిక మెయిన్‌రోడ్‌లోని అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి నివాళులర్పించారు. వైస్ ఎంపీపీ యడమ అర్జున్, సర్పంచ్ కారం కన్నారావు, ఎంపీడీవో వెంకటరత్నం, కార్యదర్శి ప్రసాదరావు పాల్గొన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: వనుగుమ్మ జీయూపీఎస్ పాఠశాలలో అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి సీఐటీయూ జిల్లా కమిటీ నేత శంకర్‌రావు నివాళులర్పించారు. మండలంలోని పలు పాఠశాలలో సైతం ఉపాధ్యాయులు అల్లూరి జయంతి నిర్వహించారు.

పాడేరు రూరల్: ఐటీడీఏ సమావేశ మందిరంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి ఏపీవో వెంకటేశ్వరరావు, పరిపాలన అధికారి హేమలత, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డీవీఆర్ఎం రాజు, పరిశ్రమల శాఖ ఏడీ నవీన్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

పెదబయలు: స్థానిక గురుకుల రెసిడెన్షియల్ కళాశాలలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేసి ప్రిన్సిపాల్ ఆర్ ఈశ్వరమ్మ ఘన నివాళులర్పించారు. ముంచంగిపుట్టు ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ పి. కేశవరావు, పెదబయలు గురుకుల కళాశాల సిబ్బంది, ఏకలవ్య పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



డుంబ్రిగుడలో అల్లూరి విగ్రహానికి పూలమాల వేస్తున్న అల్లూరి యూత్



ముంచంగిపుట్టు: వనుగుమ్మలో అల్లూరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు



జి.మాడుగుల: అల్లూరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న గిరిజన సంఘం నేతలు



గంగవరం: టేకులవీధి ఆశ్రమ పాఠశాలలో అల్లూరికి నివాళులర్పిస్తున్న ఎంఈవో-2 మల్లేశ్వరరావు



పెదబయలులో అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేస్తున్న ప్రిన్సిపాల్ ఈశ్వరమ్మ, విద్యార్థులు

శివారు గ్రామాల్లో సైతం అభివృద్ధి బాట

అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



భీమవరంలో పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే పాల్గుణ

హుకుంపేట: సీఎం జగన్‌మోహన్ రెడ్డి పాలనలో శివారు గ్రామాలు సైతం అభివృద్ధి బాట పట్టాయని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం భీమవరంతోపాటు రామచంద్రపురం, చిట్టంపాడు గ్రామాల్లో 213 గడపలకు వెళ్లి ఆయన సంక్షేమ పథకాలపై వివరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గిరిజన ప్రాంతంలో కనీసం రోడ్డు సౌకర్యం లేని గ్రామాలను గుర్తించి ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించి రోడ్లు, మంచినీరు సమస్య తీరుస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గతంలో సెల్ సిగ్నల్ లేక ఇబ్బందులు పడుతున్న విషయం గుర్తించి మారుమూల గ్రామాల్లో సెల్ టవర్లు ఏర్పాటు చేసిన ఘనత జగనన్న ప్రభుత్వానిదే అన్నారు. ప్రభుత్వం అధికారంలో వచ్చి నాలుగేళ్లలోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. అనంతరం స్థానిక సర్పంచ్ ఇటీవల రాష్ట్ర స్థాయి అవార్డు పొందిన నేపథ్యంలో ఆయనకు ఘనంగా శాలువాతో సన్మానించారు. తమ ప్రాంతంలో అందుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చాల బాగున్నాయని, ఆయా గ్రామాల గిరిజనులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి కిల్లో రామకృష్ణ, సర్పంచ్ సైని సన్నిబాబు, ఎంపీటీసీ సైని రజని, నాయకులు సుబ్బారావు, మురళి, బాకురు సదాశివరాజు, సూర్యం, సింహాచలం పాల్గొన్నారు.

ఎన్నికల హామీలు నెరవేర్చిన ఘనత సీఎం జగన్‌దే

బందపల్లిలోని గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ధనలక్ష్మి



బందపల్లిలో ప్రజలకు బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

రంపచోడవరం: ప్రజలకు ఇచ్చిన హామీలను నూటికి నూరుశాతం అమలు చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. మంగళవారం బందపల్లి సచివాలయం పరిధిలోని బందపల్లి, తాళ్లపాలెం, గజ్జివెలగల, మూలపాడు గ్రామాల్లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరించారు. తన దృష్టికి వచ్చిన సమస్యల సత్వర పరిష్కారానికి తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న రోజుల్లో మరింత సంక్షేమాన్ని అందిస్తామన్నారు. జగనన్న పథకాలు ప్రజారంజకంగా ఉన్నాయని, ప్రతి గడపలోను సంక్షేమ ఫలం అందుకున్నారని వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ బందం లక్ష్మి, జెడ్పీటీసీ పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు బాలకృష్ణ, కుమారి, వైఎస్సార్ సీపీ కన్వీనర్ రామన్నదొర, మంగా బొజ్జయ్య, వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు, గృహసారధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఏకలవ్య పాఠశాలను తరలించాలని వినతి



మాట్లాడుతున్న ఏటీడబ్ల్యూవో

కొయ్యూరు: స్థానిక ఏకలవ్య పాఠశాలను చింతపల్లి యూత్ ట్రైనింగ్ సెంటర్ (వైటీసీ)కి తరలించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఏటీడబ్ల్యూవో క్రాంతి, ప్రిన్సిపాల్ విఠల్, ఎంపీపీ బడుగు రమేష్‌ను కోరారు. మంగళవారం ఇక్కడ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశంలో పై అభిప్రాయం వ్యక్తం చేశారు. తాళ్లపాలెంలో పాఠశాల భవనాలు సరిగా లేనందున చింతపల్లికి తరలించడం మేలని తెలిపారు. దీనిపై ఏటీడబ్ల్యూవో మాట్లాడుతూ ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్తామని, ఆయన అనుమతి ఇస్తే చింతపల్లి తరలిస్తామన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ బాలారంలో పాఠశాల భవనాన్ని నిర్మాణం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ముందుగా అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ మోహన్ పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ ఫలాలు

పెదబయలు: ఇంటి వద్దకే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ నాయకుడు రూడ లక్ష్మణరావు అన్నారు. మంగళవారం సీతగుంట పంచాయతీ పెదబయలులో ప్రభుత్వం అందిస్తున్న ఇంటింటా బియ్యం పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులతో మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించారు. గతంలో డీఆర్ డిపోల వద్దకు వెళ్లి రోజుల తరబడి క్యూలైన్‌లో నిలబడి అవస్థలు పడే వారమని, నేడు ఇంటి వద్దకే సరుకులు అందిస్తున్నారని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. జీసీసీ సిబ్బంది ఫోన్ చేసి మరి సరుకులు అందిస్తున్నారన్నారు. జేసీఎస్ మండల కన్వీనర్ గంపరాయి అజయ్‌కుమార్, వార్డు సభ్యుడు గండేరు జీవన్ కుమార్, నాయకులు రీమేలి కిరణ్, వంశీకృష్ణ పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజా సమస్యలకు చరమగీతం

రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల



రాయపల్లిలో మాట్లాడుతున్న రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ



ఎటపాక: సర్టిఫికెట్లు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

అడ్డతీగల: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు చరమగీతం పాడవచ్చని రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల సత్యనారాయణ తెలిపారు. మంగళవారం రాయపల్లి గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ సచివాలయం పరిధిలోని వివిధ సమస్యల నిమిత్తం దరఖాస్తులు చేసిన 850 మందికి టోకెన్స్ ఇచ్చామని ఎంపీడీవో కె.బాపన్నదొర తెలిపారు. సచివాలయ సిబ్బంది 759 మందికి సర్వీస్ రిక్వెస్ట్‌లు చేశామన్నారు. పలువురికి ధ్రువపత్రాలు జారీ చేశారు.

ఎటపాక: జగనన్న సురక్ష కార్యక్రమంతో సత్వరమే ప్రజా సమస్యల పరిష్కారం కానున్నాయని జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత, సచివాలయాల మండల కన్వీనర్ గోసు ప్రశాంత్ అన్నారు. మంగళవారం ఎటపాక గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 11 రకాల ధ్రువపత్రాలను అర్హులైన వారికి తహసీల్దార్ వేణుగోపాల్ పంపిణీ చేశారు. ఆర్ఐ భూపతిరాజు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ శ్రీలక్ష్మి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి కొవ్వూరి రాంబాబు, సచివాలయ కన్వీనర్ కురినాల వెంకట్, గుండి లక్ష్మి, నాగమణి, రాంప్రసాద్, వెంకటరత్నం పాల్గొన్నారు.

చింతూరు: జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు ఎంతో రక్షణగా ఉంటుందని ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి అన్నారు. మంగళవారం చింతూరులో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని 493 మందికి కుల, ఆదాయ ధ్రువ పత్రాలను పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ యడమ అర్జున్, సర్పంచ్‌లు కారం కన్నారావు, సవలం సత్తిబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కోట్ల కృష్ణ ప్రత్యేకాధికారి విజయగౌరి, ఎంపీడీవో వెంకటరత్నం పాల్గొన్నారు. పోలవరం ముంపులో భాగంగా తమ గ్రామాన్ని ప్రాధాన్యత జాబితాలో చేర్చాలని డిమాండ్ చేస్తూ ముకునూరులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గ్రామస్తులు బహిష్కరించారు.

డుంబ్రిగుడ: జగనన్న సురక్ష పథకం పేదలకు వరం లాంటిదని పార్టీ మండల అధ్యక్షుడు శెట్టి గోపాల్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగనన్న సురక్ష గ్రామ సభలను విజయవంతానికి అందరు సహకరించాలని కోరారు. వైస్ ఎంపీపీ శెట్టి ఆనంద రావు, సచివాలయ మండల కన్వీనర్ గణపతి, సీనియర్ నాయకుడు బాక సింహాచలం, చిక్కుడు మల్లేష్, మోహన్, బుజ్జి పాల్గొన్నారు.

హుకుంపేట: జగనన్న సురక్ష పథకంతో గిరిజనుల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని జెడ్పీటీసీ సభ్యుడు రేగం మత్స్యలింగం అన్నారు. మంగళవారం గత్తుం పంచాయతీ మద్దిపుట్టులోని జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని 653 ధ్రువపత్రాలను గిరిజనులకు పంపిణీ చేశారు. ఎంపీడీవో వెంకటరమణ పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: మండలంలోని కిలగాడ, బరడ పంచాయతీ కేంద్రాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. కిలగాడ పంచాయతీలో 94 మంది దరఖాస్తులు చేయగా 88 మందికి ధ్రువపత్రాలను ఎంపీపీ అరిసెల సీతమ్మ పంపిణీ చేశారు. మండల ప్రత్యేకాధికారి మురళి, ఎంపీడీవో రమేష్, తహసీల్దార్ నర్సమ్మ, సర్పంచ్‌లు శివశంకర్, పార్వతి, ఎంపీటీసీ నోబ్సో, జేసీఎస్ మండల కన్వీనర్ కొండలరావు పాల్గొన్నారు.

వీఆర్‌పురం: వడ్డిగూడెం సచివాలయ పరిధి వీఆర్‌పురంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. 1,820 దరఖాస్తులు స్వీకరించామని ప్రత్యేకాధికారి ఏటీడబ్ల్యూఓ కె.సుజాత, తహసీల్దార్ ఎన్. శ్రీధర్, ఎంపీడీవో రత్నకుమారి తెలిపారు. వీరికి ధ్రువీకరణ పత్రాలు అందిస్తామన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు వాళ్ల రంగారెడ్డి, వైస్ ఎంపీపీ ముత్యాల గంగాభవాని, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జి బొడ్డు సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర నాయకుడు ముత్యాల శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు బంధం విజయలక్ష్మి, సర్పంచ్ సోడె నరసమ్మ, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు పాల్గొన్నారు.

కూనవరం: కూటూరు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ మాట్లాడుతూ పేదల కోసం గతంలో ఏ ప్రభుత్వం చేయని పనులు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేస్తుందన్నారు. తహసీల్దార్ కె. అనసూయ, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, సర్పంచ్ తుర్రం లక్ష్మి, పూసం ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు జగనన్న సురక్ష శిబిరాలు

గంగవరం: జడేరు సచివాలయంలో జగనన్న సురక్ష శిబిరాన్ని బుధవారం నిర్వహించనున్నట్టు ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు.

నేడు పాతకోటలో...

వై.రామవరం పాతకోట గ్రామ సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించనున్నట్టు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు.



ముంచంగిపుట్టు: కిలగాడలో ధ్రువ పత్రాలు అందిస్తున్న ఎంపీపీ సీతమ్మ, అధికారులు, నేతలు



కూనవరం: కూటూరులో ధ్రువపత్రాలు అందుకున్న లబ్ధిదారులతో అధికారులు

నగదు విత్‌డ్రా పరిమితిపై ఆందోళన



ఆందోళన చేస్తున్న గిరిజనులు

ముంచంగిపుట్టు: బ్యాంకుల్లో పరిమితి లేకుండా అమ్మఒడి, ఉపాధి హామీ నగదు చెల్లింపులు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం మండలాధ్యక్షుడు ఎంఎం శ్రీను, లక్ష్మీపురం సర్పంచ్ కె.త్రినాథ్ డిమాండ్ చేశారు. మంగళవారం ముంచంగిపుట్టులో పలువురు గిరిజనులు నగదు పొందలేక ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న గిరిజన సంఘాల ప్రతినిధులు విక్రమ్, జ్యోతి, సోనాయి మాట్లాడుతూ బ్యాంక్‌ల్లో సక్రమంగా డబ్బులు ఇవ్వడం లేదని, సీఎస్‌పీ కేంద్రాల వద్ద రూ.వెయ్యికి రూ.20 నుంచి రూ.30 వరకు వసూలు చేస్తున్నారని వాపోయారు. దీనిని నిరసిస్తూ ప్లకార్డులు పట్టుకుని ఆందోళనకు దిగారు.

కోతుల బాధ నుంచి విముక్తి కల్పించాలి

కొయ్యూరు: కోతుల బాధ నుంచి విముక్తి కల్పించాలని మంగళవారం శరభన్నపాలెం సచివాలయ సిబ్బందికి స్థానికులు వినతిపత్రం అందజేశారు. వాటిని ఇక్కడ పట్టుకుని దూర ప్రాంతాలకు తరలించాలని కోరారు

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాడేరు డివిజన్:
9010973030, 9010234557
Office mail : sakshiadvtvsp@gmail.com